# అందరికంటే శ్రేష్ఠుడు





సమర్పించు వారు :

**జీవమార్గము టీమ్**





# ముందుమాట

తొలిసారిగా ఈ పుస్తకం రూపంలో సత్యవాక్యమును అందించుటకు దేవుడు మాకిచ్చిన అవకాశాన్ని బట్టి ఎంతో సంతోషిస్తున్నాము. నేటి క్రైస్తవ్యంలో ఎన్నో బోధలు ఇప్పటికే ప్రాచుర్యంలో ఉన్నా ఏది వాక్యానుసారమో ఎరుగకయే అనేకులు తాము వింటున బోధనే సత్యం అనే ఆలోచన కలిగి ఉంటున్నారు.

బైబిల్ గ్రంధము ఇలా సెలవిస్తోంది "అద్వితీయ సత్యదేవుడైన యెహోవా ను ఆయన పంపిన ప్రియ కుమారుడు యేసుక్రీస్తు వారిని ఎరుగుటయే నిత్యజీవము అని" యోహాను సువార్త 17:3.

కానీ, నేడు దేవుని కుమారుడైన యేసుక్రీస్తు గురించి సరియైన అవగాహన లేదు. ఆయన గురించి అపోస్తుడైన పౌలు గారు హెబ్రీ పత్రికలో ఏ విధంగా వివరణ ఇచ్చారో దానిని క్లుప్తంగా అర్ధం చేసుకోవడానికి ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాము.

సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును.
యోహాను సువార్త 8:32

యేసుక్రీస్తు ప్రభువును మనము సరిగా అర్ధం చేసుకోవడానికి దేవుడు మనల్ని ఆకర్షించాలని...
(యోహాను సువార్త 6:45. నన్ను పంపిన తండ్రి వానిని ఆకర్షించితేనే గాని యెవడును నా యొద్దకు రాలేడు;)



అట్టి కృపను దేవుడు మనకు అనుగ్రహించాలని ఆశిస్తూ...

ప్రభువునందు మీ ఆత్మీయ సహోదరులు

# దేవదూతల కంటే శ్రేష్టుడు

## 1.మానవుడు దేవదూతల కంటే తక్కువ వాడిగా చేయబడెనా?

అవును, ప్రతి మానవుడు కూడా దేవదూతల కంటే తక్కువవాడు అని హెబ్రీ గ్రంధకర్త కీర్తనలలో మాటను చూపిస్తున్నాడు.

కీర్త 8:4-6 నీవు మనుష్యుని జ్ఞాపకము చేసికొనుటకు వాడేపాటి వాడు? నీవు నరపుత్రుని దర్శించుటకు వాడేపాటివాడు? దేవునికంటె వానిని కొంచెము తక్కువవానిగా చేసియున్నావు. మహిమా ప్రభావములతో వానికి కిరీటము ధరింపజేసి యున్నావు.నీ చేతిపనులమీద వానికి అధికారమిచ్చి యున్నావు.

కానీ, అదే మాటను హెబ్రీ పత్రికలో దేవదూతలు కంటే తక్కువవాడిగా చేయబడిన వాడని చెప్తున్నాడు. హెబ్రీ:-2:7. నీవు దేవదూతలకంటె వానిని కొంచెము తక్కువవానిగా చేసితివి మహిమాప్రభావములతో వానికి కిరీటము ధరింప జేసితివి నీ చేతి పనులమీద వానికధికారము అనుగ్రహించితివి వాని పాదములక్రింద సమస్తమును ఉంచితివి.

దేవదూతలు, నిత్యము దేవుని చిత్తమును నెరవేర్చు బలశురులు అని అదే కిర్తలనలలో మనకు జ్ఞాపకం చేస్తున్నాడు.

కీర్తనలు 103 : 20-21

యెహోవా దూతలారా, ఆయన ఆజ్ఞకులోబడి ఆయన వాక్యము నెరవేర్చు బలశూరులారా, ఆయనను సన్నుతించుడి. యెహోవా సైన్యములారా, ఆయన చిత్తము నెరవేర్చు ఆయన పరిచారకులారా, మీరందరు ఆయనను సన్నుతించుడి.

దేవుడు, మానవుడిని సృజించినప్పుడు దేవదూతల కంటే తక్కువ వాడిగానే చేసినట్లు మనకు కచ్చితంగా అర్ధం ఇస్తుంది.

- దేవదూతలు శోధనకు గురి కారు.
- వారు మహిమ దేహము గలవారు.
- వారి చేతనే దేవుడు తన కార్యములను{ధర్మశాస్త్రం ఇవ్వడం--అపో.కార్య 7:38} జరిగిస్తున్నాడు.
- వారు రక్షణయను స్వాస్థ్యము పొందబోవువారికి పరిచారము చేయుటకై పంపబడిన సేవకులైన ఆత్మలు కారా? అని ప్రశ్నిస్తూ, వారికీ ఈ లోకమును లోపరచి ఉంచాడు అని రుజువు పరుస్తున్నాడు.
- మన ప్రధానయాజకుడు మన బలహీనతలయందు మనతో సహానుభవము లేనివాడు కాడు గాని, సమస్త విషయములలోను మనవలెనే శోధింపబడినను, ఆయన పాపము లేనివాడుగా ఉండెను.{హెబ్రీ 4 :15}

## 2.దూతలకంటె కొంచెము తక్కువవాడుగా చేయబడిన యేసు ?

ప్రతి నరుడు కూడా దేవదూతల కంటే తక్కువ వాడని చెప్తూ, క్రీస్తుయేసు అనే నరుడు కూడా దేవదూతలు కంటే తక్కువవాడుగా చేయబడిన వాడని చెప్తున్నాడే కానీ ఆయన దేవుడై వుండి మానవుడిగా జన్మించాడని చెప్పడం లేదు. దేవుని కృపవలన మరియు అనాది సంకల్పమును బట్టి ప్రతి మనుష్యుని కొరకు మరణము అనుభవించునట్లు, దూతలకంటె కొంచెము తక్కువవాడుగా చేయబడిన యేసు మరణము పొందెను అని మాట్లాడుతున్నాడు.

{1తిమోతి 2:5} {హెబ్రీ 2:9}

## 3.యేసుక్రీస్తు దేవదూతలు కంటే ఎలా శ్రేష్టుడు అయ్యాడు?

నేను ఆయనకు తండ్రినైయుందును, ఆయన నాకు కుమారుడైయుండును అనియు ఆ దూతలలో ఎవనితోనైన ఎప్పుడైనను చెప్పెనా ?చెప్పలేదే. నరుడగు యేసు మృతులలోనుండి పునరుత్థానుడైనందున పరిశుద్ధమైన ఆత్మనుబట్టి దేవుని కుమారుడుగాను ప్రభావముతో నిరూపింపబడెను.ఆ కుమారుని సమస్తమునకును(దేవదూతల పైన కూడా)వారసునిగా నియమించెను. దేవుడు సమస్తమును క్రీస్తు పాదములక్రింద లోపరచియుంచెను. సమస్తమును లోపరచబడి యున్నదని చెప్పినప్పుడు ఆయనకు సమస్తమును లోపరచినవాడు తప్ప సమస్తమును లోపరచబడి యున్నదను సంగతి విశదమే.

{హెబ్రీ 1:5} {రోమా 1:5} {హెబ్రీ 1:2}

# మోషే కంటే శ్రేష్ఠుడు

## మోషే

- దేవుని ఇల్లు అంతటిలో నమ్మకస్తుడు. {సంఖ్యా 12:7}
- ధర్మశాస్త్రం ఇవ్వబడింది. {యోహాను సువార్త 1:17}
- ఇశ్రాయేలు ప్రజలను ఐగుప్తు బానిసత్వం నుండి విడిపించిన దేవుని ప్రవక్త. {నిర్గ 3:10}
- మోషేను బట్టి మేఘములోను సముద్రములోను బాప్తిస్మము పొందిరి. {1 కోరింది 10:2}
- క్షయమైన ఆహారం అనుగ్రహించబడింది(మన్న). {యోహాను సువార్త 6:31}

## యేసుక్రీస్తు

- దేవుని ఇంటి మీద నమ్మకంగా వున్నాడు. {హెబ్రీ 3:2}
- కృపయు, సత్యమును ఇవ్వబడ్డాయి. {యోహాను సువార్త 1:17}
- సర్వ మానవాళిని వారి పాపము నుండి విడిపించిన దేవుని ప్రవక్త. {యోహాను సువార్త 8 :34}
- క్రీస్తును బట్టి పరిశుద్ధాత్మలోను అగ్ని తోను బాప్తిస్మము పొందిరి. {మత్తయి సువార్త 3:11}
- అక్షయమైన ఆహారం అనుగ్రహించబడింది. (దేవుని మాటలు). {యోహాను సువార్త 6:63}

⭐ ధైర్యమును నిరీక్షణవలని ఉత్సాహమును తుదమట్టుకు ⭐ స్థిరముగా చేపట్టినయెడల మనమే ఆయన యిల్లు(3:6).

# యెహోషువ కంటే శ్రేష్ఠుడు

దేవుడు ఏడవ దినమందు తన కార్యములన్నిటిని ముగించి విశ్రమించెను. దేవుడు జగత్తు పునాది వేయకమునుపు క్రీస్తులో చేసుకున్న తన దయాసంకల్పమును నెరవేర్చి, పరిశుద్ధులును నిర్దోషులునైన తన పిల్లలైనా వారిని కూడా ఆ విశ్రాంతిలో ఉంచాలి అని కోరుకుంటున్నాడు.
{ఆది 2:2,  ఎఫెసీ 1:4-6, హెబ్రీ 4:10}

దేవుడు, యెహోషువ ద్వారా వారికి విశ్రాంతి కలుగజేసివుంటే ఆయన కీర్తనల గ్రంథంలో (నేడు మీరు ఆయన మాట నంగీకరించినయెడల ఎంత మేలు) అనే మాటను గూర్చి చెప్పకపోయేవాడు.అంటే దేవుడు ఇవ్వబోయే విశ్రాంతిని గూర్చిన వాగ్దానము ఇంకా అప్పటికి,ఇప్పటికి నిలిచి ఉందని గ్రహించాలి.
{ద్వితి 31:7, యెహో 22:4, కీర్తన 94:7, హెబ్రీ 4:1,6,9}

దేవుడు ఆదినుండి తన పరిశుద్ధ ప్రవక్తల నోట నుండి అన్నిటికి కుదురుబాటు కాలములు వచ్చునని చెప్తూ వస్తున్నాడు. తండ్రియైన ప్రభువు సముఖము నుండి విశ్రాంతికాలములు, యేసు తన ప్రభావమును కనుపరచు దూతలతోకూడ పరలోకమునుండి అగ్నిజ్వాలలలో ప్రత్యక్షమైనప్పుడు ఇవ్వబడేవి.
{అపొ. కార్య **3:19-21, 2**థెస్స 1:6-8}

నాశనమునకు లోనయిన సృష్టి, దాస్యములో నుండి విడిపింపబడడమే విశ్రాంతిని అనుగ్రహించుట. దేవుని పిల్లలు మహిమగల దానిగా పొందబోవుచున్నారు. అది రాబోవు లోకము నీతి నివసించు లోకము. యెహోవా సీయోనును ఆదరించి దాని అరణ్యస్థలములను ఏదెనువలె చేయబోవుచున్నాడు దాని యెడారి భూములు యెహోవా తోటవలె నగును.
{రోమా 8:18-24, యెషయా 65:17-25, 2పేతురు 3:13}

వారందరును అవిశ్వాసముగలవారై అవిధేయతచేత ప్రవేశింపలేదు. గనుక మనము క్రీస్తుయేసు అను గొప్ప ప్రధానయాజకుడు యందు విశ్వాసము గలవారమై, విధేయత చూపిన యెడల విశ్రాంతిలో ప్రవేశించేదము.
{హెబ్రీ 4:2-3,11,14}

# అహరోను కంటే శ్రేష్ఠుడు

| | అహరోను | యేసుక్రీస్తు |
|---|---|---|
| 1.ప్రతి ప్రధాన యాజకుడు ఎక్కడ నుండి ఎన్నుకో బడతాడు ? | మనుష్యులలోనుండి (హెబ్రీ 5:1) | మనుష్యులలోనుండి (హెబ్రీ 5:1) |
| 2.దేవునిచేత పిలువబడిన ప్రధాన యాజకుడు? | అవును (హెబ్రీ 5:4, నిర్గమ 28:1) | అవును (హెబ్రీ 5:5, కీర్తన 2:7 ) |
| 3.ఏ గోత్రమునకు చెందినవాడు ? | లేవి (హెబ్రీ 7:5, సంఖ్యా18:21) | యూదా (హెబ్రీ 7:14,1దినవృ 5:2) |
| 4.యాజకత్వ క్రమము ఎటువంటిది ? | చావునకులోనైనది, సంపూర్ణసిద్ధి కలుగజేయలేనిది. (హెబ్రీ 7:8,18,23; 9:9; 10:1) | మార్పులేనిది, సంపూర్ణముగా రక్షించగలిగినది. (హెబ్రీ 7:24-25; 10:12-14, కీర్తన 110:4) |
| 5.దేనిని బట్టి నియమించబడిరి? | ధర్మశాస్త్రమునుబట్టి (హెబ్రీ 7:15) | నాశనములేని జీవమునకున్న శక్తినిబట్టి, మరియెక్కువైన వాగ్దానములనుబట్టి. (హెబ్రీ 7:15;8:6) |

# మరి శ్రేష్టమైన నిబంధన

| పాత నిబంధన | క్రొత్త నిబంధన |
|---|---|
| మధ్యవర్తి : మోషే<br>(అపో. కార్యములు7:38) | మధ్యవర్తి : యేసుక్రీస్తు<br>(హెబ్రీ 9:15; 12:24 ) |
| ఆజ్ఞలు,రాతిపలకమీద సిరాతో వ్రాయబడినవి.<br>(నిర్గమ 31:16;  2కొరింథీ 3:3,7) | ఆజ్ఞలు,హృదయములు అను పలకలమీద వ్రాయబడినవి.<br>(2కొరింథీ 3:2-3; హెబ్రీ 8:10) |
| బలహీనతగల మనుష్యులను యాజకులనుగా నియమించెను.<br>(హెబ్రీ 7:27) | సంపూర్ణ సిద్ధిపొందిన కుమారుని యాజకుడిగా నియమించెను.<br>(హెబ్రీ 7:27) |
| ఏటేట పాపములు జ్ఞాపకమునకు వచ్చుచున్నవి.<br>(హెబ్రీ 10:3) | పాపములు ఇక ఎన్నడును జ్ఞాపకమునకు రావు.<br>(హెబ్రీ 8:12) |
| లోపము గలది.<br>(హెబ్రీ 8:7) | లోపము లేనిది.<br>(హెబ్రీ 8:7) |
| తగ్గిపోవుచున్న మహిమగలది.<br>(2కొరింథీ 3:12) | ఎంతో అత్యధికమైన మహిమగలది.<br>(2కొరింథీ 3:9,11) |
| దేవుడు, నిబంధన ప్రజలను భార్యగా పిలుస్తున్నాడు.<br>(యెషయా 54:5; యిర్మి 31:32 ) | దేవుడు, నిబంధన ప్రజలను కుమారులుగా పిలుస్తున్నాడు.<br>(హెబ్రీ 8:10) |
| అదృశ్యమగుటకు సిద్ధముగా ఉన్నది.<br>(హెబ్రీ 8:13) | నిత్యము ఉండునది.<br>(హెబ్రీ 13:20) |

మీకు బుద్ధి చెప్పుచున్నవానిని నిరాకరింపకుండునట్లు చూచుకొనుడి. వారు భూమిమీదనుండి బుద్ధిచెప్పిన వానిని నిరాకరించినప్పుడు తప్పించుకొనకపోయినయెడల, పరలోకమునుండి బుద్ధిచెప్పుచున్న వానిని విసర్జించు మనము తప్పించుకొనకపోవుట మరి నిశ్చయముగదా. (హెబ్రీ 12:25)

# శ్రేష్ఠమైన గుడారము

## ఛాయా రూపకమైన ప్రత్యక్షపు గుడారము

హస్తకృతమైనది.

- ఈ లోక సంబంధమైనది
- ఘనమైనది
- పరిపూర్ణము కానిది

(హెబ్రీ 9:1-5)

రెండు భాగాలు
1.యాజకులు సేవచేయు పరిశుద్ధస్థలము.
(హెబ్రీ 9:6)
2.ప్రధాన యాజకుడు(అనేకులైరి) మాత్రమే వెళ్ళగలిగిన అతిపరిశుద్ధస్థలము.
(హెబ్రీ 9:7)

అతిపరిశుద్ధస్థలము
దేవుడు ప్రత్యక్షమగు స్థలము,
(నిర్గమ 40:34-35)

ప్రధానయాజకుడు ప్రతి సంవత్సరము తనదికాని రక్తము తీసికొని పరిశుద్ధస్థలములోనికి ప్రవేశించును.
(హెబ్రీ 9:12; 10:3-4)

## ప్రభువే స్థాపించిన నిజమైన గుడారము

హస్తకృతము కానిది.

- ఈ సృష్టి సంబంధము కానిదియు
- మరి ఘనమైనది
- పరిపూర్ణమైనది

(హెబ్రీ 9:11,24)

రెండు భాగాలు
1.యాజకులు సేవచేయు పరిశుద్ధస్థలము(రాబోవు లోకము).
(హెబ్రీ 2:5)
2.ప్రధాన యాజకుడు(క్రీస్తు) మాత్రమే వెళ్ళగలిగిన అతిపరిశుద్ధస్థలము.
(హెబ్రీ 9:7)

అతిపరిశుద్ధస్థలము
దేవుని కుడిపార్శ్యము(ఆకాశము)
(హెబ్రీ 9:24; 10-13)

ప్రధానయాజకుడు(క్రీస్తు) తన స్వరక్తముతో ఒక్కసారే పరిశుద్ధస్థలములో ప్రవేశించెను.
(హెబ్రీ 9:12; 13:12)

సహోదరులారా, క్రీస్తు తిరిగి రెండవసారి ప్రత్యక్ష మగును. అప్పుడు, యేసు మనకొరకు ప్రతిష్ఠించిన మార్గమున, అనగా నూతనమైనదియు, జీవముగలదియు, ఆయన శరీరము అను తెరద్వారా యేర్పరచబడినదియునైన మార్గమున, పరిశుద్ధస్థలము(రాబోవు లోకము)నందు ప్రవేశించుటకు మనకు ధైర్యము కలుగును. కాబట్టి, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము.

# మరి శ్రేష్ఠమైన బలులకు ప్రోక్షణ రక్తము

రక్తము చిందింపకుండ పాప క్షమాపణ కలుగదనియు సామాన్యముగా చెప్పవచ్చును. (హెబ్రీ 9:22)

ఏ నిబంధన కూడా రక్తములేకుండ ప్రతిష్ఠింపబడలేదు. (హెబ్రీ 9:18)

రక్తము పాపపరిహారార్థముగ పరిశుద్ధస్థలములోనికి ప్రధానయాజకునిచేత తేబడును.(హెబ్రీ 13:11)

| ఎడ్లయొక్కయు మేకలయొక్కయు రక్తము | క్రీస్తు యొక్క రక్తము |
|---|---|
| **01** | |
| దేవుడు మీకొరకు విధించిన నిబంధన రక్తమిదే అని చెప్పుచు, గ్రంథముమీదను ప్రజలందరి మీదను ప్రోక్షించెను. (హెబ్రీ 9:20) | మీకొరకు చిందింపబడుచున్న నా రక్తము వలన నైన క్రొత్త నిబంధన. (లూకా 22:20) |
| **02** | |
| ఏటేట ఎడతెగకుండ అర్పించు ఎన్నడును సంపూర్ణసిద్ధి కలుగజేయని ఒక్కటే విధమైన బలులు. (హెబ్రీ 10:1-2) | సదాకాలము నిలుచు ఒక్క బలి. (హెబ్రీ 10:12) |
| **03** | |
| శరీరశుద్ధి కలుగుటకు అర్పించబడెను. (హెబ్రీ 9:13) | పరిశుద్ధస్థలము(రాబోవు లోకము)నందు ప్రవేశించుటకు మనకు ధైర్యము కలిగియున్నది. (హెబ్రీ 10:19) |
| **04** | |
| పాపములను తీసివేయుట అసాధ్యము. (హెబ్రీ 10:3-4) | నిర్జీవక్రియలను విడిచి జీవముగల దేవుని సేవించుటకు మీ మనస్సాక్షిని ఎంతో యెక్కువగా శుద్ధిచేయును. (హెబ్రీ 9:14) |

[హెబ్రీ 10:29]

**ఇట్లుండగా దేవుని కుమారుని, పాదములతో త్రొక్కి, తాను పరిశుద్ధపరచబడుటకు సాధనమైన నిబంధన రక్తమును అపవిత్రమైనదిగా ఎంచి, కృపకు మూలమగు ఆత్మను తిరస్కరించినవాడు ఎంత ఎక్కువైన దండనకు పాత్రుడుగా ఎంచబడునని మీకు తోచును?**

**కాబట్టి, సహోదరులారా మనము ఒప్పుకొనిన దానికి అపొస్తలుడును ప్రధానయాజకుడునైన యేసుమీద లక్ష్యముంచుడి.**

# శ్రేష్ఠమైన నిరీక్షణ

**విశ్వాసము:-** ( దేవుని యందు నమ్మకం కనపరచడం )

విశ్వాసమనునది నిరీక్షింపబడువాటియొక్క నిజ స్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునై యున్నది. (హెబ్రీ 11:1)

ఏ మానవుడు అయిన వారి ప్రస్తుత కాలమున దేవుడు చేసిన వాగ్ధానము నెరవేర్చుటకు సమర్ధుడు అని విశ్వసించిన యెడల, భవిష్యత్ లో వారు కలిగి ఉన్న నిరీక్షణను పొందుకుంటారు. (రోమా 4:17-24; హెబ్రీ 11:8-19)

విశ్వాసములేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము.దేవునియొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను. (హెబ్రీ 11:6)

అబ్రాహాము యొక్క విశ్వాసము :

1.మృతులను సజీవులనుగా చేయువాడు. (దేవుడు సర్వశక్తిమంతుడు)
2.లేనివాటిని ఉన్నట్టుగానే పిలుచువాడు. (రోమా 4:17; హెబ్రీ 11:18)

**నిరీక్షణ:-** ( కలగబోవు వాటికోసం ఎదురు చూడడం )

అబ్రహాము యొక్క విశ్వాసము కలిగిన వారిని **అబ్రాహాముయొక్క సంతానముగా** దేవుడు ఎంచుచున్నాడు. వారు వాగ్దాన ప్రకారము వారసులైయున్నారు. (రోమా 4:14 గలతీ 3:29)

దేవుడు చేసిన వాగ్దానములను బట్టి, అబ్రహాము వేటి కొరకు నిరీక్షణ కలిగి జీవించెను :

1. సంతానము కొరకు.(రోమా 4:18; గలతీ 3:16)
2. పునాదులుగల ఆ పట్టణముకొరకు(మరి శ్రేష్ఠమైన దేశమును, అనగా పరలోకసంబంధమైన దేశము)కొరకు ఎదురుచూచుచుండెను. (హెబ్రీ 11:10,16)

విశ్వాసులకు తండ్రియైన అబ్రహాము పిల్లలు, ఆయన వలే నిరీక్షణ కలిగి ఉందురు. (హెబ్రీ 6:18)

వాగ్దానము చేసినవాడు నమ్మదగిన వాడు గనుక మన నిరీక్షణ విషయమై మన మొప్పుకొనినది నిశ్చలముగా పట్టుకొందము. (హెబ్రీ 10:23)

# మరి శ్రేష్ఠమైన పునరుత్థానము

## - మృతుల పునరుత్థానము

### పునరుత్థానము అంటే ఏమిటి?

పున: అనగా తిరిగి; ఉద్ధరణ అనగా లేపబడటం. చనిపోయిన వారు తిరిగి లేపబడటం.

మృతులైన తమ వారిని పొందుకున్న స్త్రీలు ఎవరు ?

1.సారెపతు విధవరాలు (1 రాజులు 17:8-24)

2.షూనేమీయురాలు (2 రాజులు 4;8-37)

3.మార్త మరియ (యోహాను సువార్త 11:1-44)

### మరి శ్రేష్ఠమైన పునరుత్థానము పొందిన వారు ఎవరు? వారి స్వభావం ఎలా ఉంటుంది?

ప్రభువైన యేసుక్రీస్తు మాత్రమే మృతుల పునరుత్థానము పొందుకున్నాడు.

(మత్తయి 28:7; అపో.కా 2:24; 3:15; 5:30; రోమా 10:9).

వారు దేవుని కుమారులు, దేవదూత సమానులై ఉంటారు. వారు ఇకను చనిపోరు.

(రోమా 1:5; లూకా 20:36; రోమా6:8,9)

### మృతుల పునరుత్థానము ఉంది అనే విశ్వాసం ఎవరెవరు కలిగి ఉన్నారు?

- అబ్రాహాము (హెబ్రి 11:19)
- ఇస్సాకు (హెబ్రి 11:22)
- దావీదు ( అపో.కా 2:30,32)
- దానియేలు (దానియేలు 12:2)
- హోషేయ (హోషేయా 13:14)
- ప్రభువైన యేసుక్రీస్తు (యోహాను 2:19-22)
- లాజరు సహోదరి మార్త (యోహాను11:23,24)
- అపోస్తలుడైన పౌలు (ఫిలిప్పీ 3:10).

- మనం కూడా ఆ విధమైన విశ్వాసం కలిగి ఉండడం కోసం దేవుడు, యేసుక్రీస్తును మృతులలో నుండి లేపి మనకు ఆధారము కలుగజేసాడు (అపో.కా17:31).

### మృతుల పునరుత్థానము ఎప్పుడు, ఎలా జరుగుతుంది?

(యోహాను 11:24; 1 కొరింథీ 15:35-54; 1 థెస్స 4:-16)

సహోదరులారా, వీరందరు(విశ్వాస వీరులు) తమ విశ్వాసముద్వారా సాక్ష్యము పొందిన వారైనను. మనము లేకుండ సంపూర్ణులుకాకుండు నిమిత్తము, దేవుడు మనకొరకు మరి శ్రేష్ఠమైనదానిని ముందుగా సిద్ధపరచెను గనుక వీరు వాగ్దానఫలము అనుభవింప లేదు.

(హెబ్రీ 11:1-40)

# ముగింపు

## హెబ్రీ పత్రిక యొక్క సారాంశం

అపోస్తులుడైన పౌలు, యేసుక్రీస్తును ఒక నూతనమైన, జీవముగలగిన మార్గముగా చూపిస్తున్నాడు.
(హెబ్రీ 10:19-20 ని యోహాను సువార్త 14:6; అపో. కార్య 9:2; 18:25-26; 19:9,23; 22:4; 24:14,22; రోమా 3:17 వీటితో పోల్చి చూడండి)
దీనిని మనము మూడు భాగాలుగా వివరించవచ్చు.

1.క్రీస్తు - నూతనమును & శ్రేష్ఠమైన విడుదల కలిగించేవాడు.(ఆధ్యాయము: 1-7)
2.ఆయన సమర్పణ - నూతనమును & శ్రేష్ఠమైన నిబంధన.(ఆధ్యాయము: 8 -10:18 )
3.విశ్వాసం - సత్యము మరియు శ్రేష్ఠమైన సూత్రము.(ఆధ్యాయము: 10:19 - 13:25)

1.యేసుక్రీస్తు - కుమారుడు

ప్రవక్తల కంటే శ్రేష్ఠమైన మాటలు కలవాడు.(1:1 - 1:3 )
దేవదూతలు కంటే శ్రేష్ఠమైన నామము కలవాడు.(1:4 - 2:18 )
మోషే కంటే శ్రేష్ఠమైన అపొస్తలుడు.(3:1 - 3:19)
యెహోషువ కంటే శ్రేష్ఠమైన నాయకుడు.(4:1-13 )
అహరోను కంటే శ్రేష్ఠమైన యాజకుడు.(4:14 - 7:28)

2.క్రొత్త నిబంధన

శ్రేష్ఠమైన వాగ్దానములు కలది.(8:6-13)
శ్రేష్ఠమైన గుడారము కలది.(9:1-14)
శ్రేష్ఠమైన బలి కలది.(9:15-28)
శ్రేష్ఠమైన ఫలితాలు(10:1-18)

3.విశ్వాసం

నిజమైన ప్రతిస్పందన (10:19-39)
విశ్వాస వీరులు(11:1-40)
యేసువైపు చూడవలసిన అవసరత.(12:1-13)
ఆచరణాత్మక నైతికత.(12:14- 13:21)

**యేసుక్రీస్తునకు కల్గిన శ్రేష్ఠతను గ్రహించుకోవడానికి పరిశుద్ధ లేఖనములలో ఉన్న దృష్టాంతములును, ఛాయారూపకమైన సంగతులను క్రీస్తుతో పోల్చి చూడడం వలన సాధ్యపడుతుంది.**